# చెప్పుకోండి చూద్దాం!


1. ఒక ప్రదర్శనశాలలో ప్రదర్శనకు వచ్చిన ప్రేక్షకుల సామాన్లు భద్రపరచుకొనే అవకాశము కల్పించారు. అయితే తాళములను అధికారులకు ఇచ్చి, ప్రదర్శన అనంతరము వారి తాళములను తీసుకోవాలి. ప్రదర్శనకు వచ్చిన ఓ ముగ్గురు వ్యక్తులు వారి అరమరలకు తాళములు వేసి, ఓ అధికారికి ఇవ్వగా పొరపాటున ఆ అధికారి వాటిని కలిపివేసెను. తిరిగి ఆ ముగ్గురు వ్యక్తులు తాళములు తీసికొనుటకు వచ్చినప్పుడు, ఎవరి తాళములు వారికి అందే అవకాశము ఎంత?

2. ఈ క్రింది మొదటి, రెండవ సమితిలోని అక్షరములలో పోలిక ఏమిటి?


(a) A T Y M U W (b) C B K D E




(i)



(ii)




(iii)

3. పైన చూపిన కేకును (పటము i) మూడు సార్లు మాత్రమే ఖండిస్తూ 8 సమానమైన ముక్కలుగా చెయ్యాలి. ఎలా సాధ్యము?

4. పై న చూపిన నాలుగు బాణపు గుర్తులను (పటము ii) ఎలాగైనా అమర్చి ఐదు బాణపు గుర్తులను తెప్పించగలరా?

5. కొన్ని ఘనములతో నిర్మించిన ఒక నమూనాను వివిధ దిశలనుండి చూసినపుడు కనబడిన విక్షేపములు (Projections)పైన చూపిన విధముగా (పటము iii) ఉంటే, అసలు వస్తువు ఎలా ఉందో గీసినా, రాసినా మీ ఇష్టం. ఈ నమూనాకు వాడిన ఘనముల సంఖ్య ఎంత?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15. మీ సమాధానములను క్రింది చిరునామాకు ఉత్తరము ద్వారాగాని, **e-mail ద్వారాగాని పంపవచ్చు.**

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**